# పుణ్యక్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకొని పీహెచ్ సి ని, సి.హెచ్.సి గా మార్చాలి

### ఎమ్మెల్యే పుట్టా కు విజ్ఞప్తి చేసిన మండల ప్రజలు,భక్తులు



**బ్రహ్మంగారిమఠం,జూన్22.అక్షర టైమ్స్:-** రాష్ట్రంలోనే ప్రముఖ ప్రముఖ పుణ్యక్షేత్రము గా పేరుగాంచిన జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవస్థానం ఉన్న బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని,కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చాలని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ కు బ్రహ్మంగారిమఠం మండల ప్రజలు, స్వామివారి భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రస్తుతం బ్రహ్మంగారిమఠంలో ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఉందని,ఈ ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం పేషంట్లకు సరిపడ వసతులు లేవని ప్రజలు వాపోతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కొత్తదైనప్పటికీ పడకలు లేకపోవడంతో సెలైన్ పెట్టించుకునే రోగులు క్యూలో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని,బి.మఠం మండలంలో అధిక జనాభా ఉండడం వల్ల, ఉన్న ఆసుపత్రి సరిపోవటం లేదని,దీనిని అప్ గ్రేడ్ చేసినట్లయితే మరిన్ని వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మండల ప్రజలు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను కోరుకుంటున్నారు. అంతేకాకుండా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారిని దర్శించేందుకై ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి కూడా భక్తులు రావడం జరుగుతుందని.దీన్ని దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చినట్లయితే రోగులకు మరింత సులభతరంగా వైద్య సేవలు అందుతాయన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా మార్చినట్లయితే 24 గంటలు వైద్యులు, వైద్య సిబ్బంది అన్నివేళలా అందుబాటులో ఉండేందుకు వీలుంటుందని ప్రజలు కోరుకుంటున్నారు.రోగుల సౌలభ్యం కోసం ఎమ్మెల్యే దృష్టి పెట్టి ఈ వైద్య కేంద్రాన్ని సిహెచ్సి సెంటర్ గా మార్చినట్లయితే ఇటు స్థానికులకే కాకుండా అటు పుణ్యక్షేత్రాన్ని దర్శించేందుకు వచ్చు యాత్రికులకు కూడా ఎంతో సౌకర్యంగా అందుబాటులో ఉంటుందని ప్రజలు గుర్తు చేశారు. ఇప్పటికే ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అధికంగా పేషెంట్లు రావడం జరుగుతుంది.ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి ఇక్కడ సిహెచ్సి సెంటర్ ఎందుకు పెట్టాలనో,దాని ప్రాముఖ్యత గురించి ఎమ్మెల్యే కు వివరించి,ఎమ్మెల్యే ద్వారా ఈ ప్రయత్నం చేయాలని బ్రహ్మంగారి మఠం మండల తెలుగు దేశం పార్టీ నాయకులకు ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా

# ఆర్కే వ్యాలీలో ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 ప్రవేశాల కౌన్సెలింగ్ ప్రారంభం







### 500 మంది విద్యార్థులకు కౌన్సెలింగ్.. 406 మంది ప్రవేశాలు పూర్తి

**వేంపల్లె,జూన్22.అక్షర టైమ్స్:-** ఆర్జీయూకేటీ ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 ప్రవేశాల కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని సోమవారం ఆర్కే వ్యాలీ క్యాంపస్ కేంద్ర గ్రంథాలయంలో డైరెక్టర్ జి. విజయ్ ప్రకాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఒంగోలు క్యాంపస్‌లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించారు. డైరెక్టర్ విజయ్ ప్రకాష్ మాట్లాడుతూ ఒంగోలు క్యాంపస్‌కు చెందిన విద్యార్థులకు పీయూసీ-1, పీయూసీ-2 తరగతులను ఆర్కే వ్యాలీ క్యాంపస్‌లో నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశం పొందిన విద్యార్థులు ఇక్కడ చదువుతున్నంతకాలం వారి బాధ్యత తమదేనని తల్లిదండ్రులకు భరోసా ఇచ్చారు. ప్రముఖ సంస్థల్లో విద్యనభ్యసించి, సుదీర్ఘ అనుభవం కలిగిన అర్హత గల అధ్యాపకుల ద్వారా విద్యాబోధన అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఇక్కడి అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను చేరుకుని అధ్యాపకులకు, కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం ఒంగోలు క్యాంపస్‌లో సీటు పొందిన మొదటి ముగ్గురు విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రవేశాల కౌన్సెలింగ్‌కు హాజరైన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మొదటి రోజు 500 మంది విద్యార్థులను కౌన్సెలింగ్‌కు పిలవగా, 406 మంది హాజరై ప్రవేశాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల పరిపాలనాధికారులు డాక్టర్ పి. రవి కుమార్, ఎన్. చంద్రశేఖర్, విద్యా విభాగ డీన్లు డి. రమేష్ కైలాష్, ఎం. రూపస్ కుమార్, విద్యార్థి సంక్షేమ విభాగ డీన్ డాక్టర్ జి. వెంకటేష్, సహాయ డీన్లు రాఘవ రెడ్డి, నవీన్, ఉదయశ్రీ, హుస్సేన్, తిలక్, భద్రతా అధికారి శరవణ కుమార్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు బి. లింగమూర్తి, జ్ఞానవెంకట్, ఐటీ ఇన్‌ఫ్రా కోఆర్డినేటర్ సంతోష్, పి ఆర్ ఓ డాక్టర్ తిరుపతి రెడ్డి, సంక్షేమ అధికారులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించిన ఏఐటీయూసీ నాయకులు



**బద్వేల్,జూన్22.అక్షర టైమ్స్:-** ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా సోమవారం బద్వేల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ అంబేద్కర్ విగ్రహానికి కివినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా ప్రధాన కార్యదర్శి ఇర్ల నాగేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ఆప్కాస్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, డైలీ వేజ్ కార్మికులను ఆప్కాస్ లో చేర్చాలని మరణించిన కార్మికుల కుటుంబాలకు ఎక్స్గ్రేషియా రెండు లక్షలకు పెంచి ఇవ్వాలని వారి కుటుంబంలో ఒకరికి ఆప్కాస్ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయిన ప్రభుత్వం ఏమాత్రం కూడా స్పందించకుండా వ్యవహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే జూలై నెల 7వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ లో పని చేస్తున్న కార్మికులను చాలీచాలని వేతనాలతో అనేక కష్టాలు కార్మికులు పడుతున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు టి గురయ్య యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు దేవ సహాయం శ్రీనివాసరాజు,నాయకులు నరసయ్య, నరసింహులు, శ్రీనివాసులు, గోపి, వై వెంకటరమణ,రాఖి తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఉరుసు ఉత్సవాలకు డిసిసిబి చైర్మన్ కు ఆహ్వానం



**బద్వేల్,జూన్22.అక్షర టైమ్స్:-** బద్వేల్ పట్టణం దర్గావీధి లో జరగనున్న హజరత్ హుస్సేన్ పీర్ ఔలియా వారి 201వ ఉర్సు ఉత్సవాన్ని పురస్కరించుకుని రానున్న జులై నెల 3,4, 5తేదీలలో నిర్వహించే మహోత్సవాలలో పాల్గొనాలని కడప డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణరెడ్డికి, సోమవారం పట్టణంలోని ఆయన నివాసంలో ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులు ఆహ్వానపత్రిక అందచేశారు. అనంతరం సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతు మహిమాన్విత ఎప్పటినుంచో హుస్సేన్ పీర్ స్వామివారి దర్గా ను సందర్శించు కోవాలనుకుంటున్నాని, జరుగనున్న ఉత్సవాలలో తప్పక పాల్గొని స్వామివారి కృపకు పాత్రులవుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్సు ఉత్సవ కమిటీ సభ్యులు సిమెంట్ షరీఫ్,హుస్సేన్, జహంగీర్ బాషా,రఫీ, రజాక్, నాయబ్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమ ప్రాంతానికి న్యాయం ఎప్పుడు.?

**చంద్రబాబు పర్యటనపై కాంగ్రెస్ పార్టీ డిమాండ్..**
**వేదవతి,గుండ్రేవుల ప్రాజెక్టులపై మౌనం ఎందుకు?..**
**యువతకు ఉద్యోగాలు ఎప్పుడు?..**
**రైతులకు నీరు, ఎరువుల భరోసా ఇవ్వాలి..**
**కరువు, వలసలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి**
**సంక్షేమం కాదు, స్థిరమైన అభివృద్ధి కావాలి**



**ఎమ్మిగనూరు,జూన్22.అక్షర టైమ్స్:-** కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనకు ముందు పశ్చిమ ప్రాంత సమస్యలను వెంటనే పరిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ కసిం వలి మాట్లాడుతూ, పశ్చిమ ప్రాంత అభివృద్ధి విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని విమర్శించారు. అలాగే పశ్చిమ ప్రాంతానికి జీవనాడిగా భావిస్తున్న వేదవతి, గుండ్రేవుల ప్రాజెక్టులపై ప్రభుత్వం ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవడం తీవ్ర నిరాశ కలిగిస్తోందన్నారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితేనే రైతులకు సాగునీరు, ప్రజలకు తాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని స్పష్టం చేశారు. అదేవిధంగా యువత ఉపాధి కోసం పెద్ద ఎత్తున పరిశ్రమలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, లేకపోతే వలసలు ఆగవని హెచ్చరించారు. రైతులకు యూరియా వంటి ఎరువులు సమయానికి అందకపోవడం వల్ల పంటలు నష్టపోతున్నారని, సచివాలయాల ద్వారా పారదర్శకంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కరువు ప్రభావంతో పశ్చిమ ప్రాంత ప్రజలు ఇతర ప్రాంతాలకు వలస వెళు_న్నారని, ఈ పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి ప్రత్యేక ప్యాకేజీను ప్రకటించాలని కోరారు. విద్యార్థుల వలసలను అరికట్టేందుకు విద్యాసంస్థలు పెంచాలని, ఎస్సీ, బీసీ వసతి గృహాలు మరియు కస్తూర్బా గురుకుల పాఠశాలల్లో సీట్లను పెంచాలని సూచించారు. అలాగే బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలను వెంటనే విడుదల చేసి యువత, చిన్న వ్యాపారులను ఆదుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన కేవలం ప్రకటనలకే పరిమితం కాకుండా, పశ్చిమ ప్రాంతానికి స్పష్టమైన నిధుల కేటాయింపులతో నిజమైన అభివృద్ధి దిశగా అడుగులు పడాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో విరేష్ యాదవ్, షబ్బీర్ దేశాయ్, ముస్తఫా, నరసప్ప, రఫిక్, అబ్దుల్ రహమాన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేక నడుపుతున్న సన్ రైస్ జూనియర్ కళాశాల సీజ్ చేయాలి పిడిఎసు - పిల్ వై నంద్యాల పట్టణంలో రైతు నగర్ సమీపంలో ఉన్న సన్ రైస్ జూనియర్


**కళాశాల ప్రభుత్వ అనుమతి లేక నడుపుతున్న యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి**
**ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కిన సన్ రైస్ జూనియర్ జూనియర్ కళాశాల పై చర్యలు తీసుకోవాలి**
**ఐఐటి ,జేఈఈ మెయిన్స్, నీట్ పేర్లతో పుస్తకాలను అమ్ముతూ విద్యా వ్యాపారం చేస్తున్న సన్ రైస్ జూనియర్ కళాశాలల గుర్తింపును రద్దు చేయాలి**
**పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ**



**నంద్యాల,జూన్22.అక్షర టైమ్స్:-** నంద్యాల పట్టణంలో రైతు నగరం సమీపంలో ఉన్న ప్రభుత్వ అనుమతి లేక నడుపుతున్న సన్ రైస్ జూనియర్ కళాశాల సీజ్ చేయాలి పిడిఎసు రాష్ట్ర అధ్యక్షులు ఎస్ఎండి రఫీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నుండి అవసరమైన అనుమతులు, గుర్తింపులు లేకుండా జూనియర్ కళాశాలను నిర్వహిస్తూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులను తప్పుదారి పట్టిస్తున్న సంబంధిత సన్ రైస్ జూనియర్ కళాశాల యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి వారు డిమాండ్ చేశారు.సన్ రైస్ జూనియర్ కళాశాలలు విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలాది రూపాయలు అక్రమంగా పుస్తకాల పేరుతో ఫీజులు వసూలు చేస్తున్నాయని, కళాశాలలపైన గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు . సన్ రైస్ జూనియర్ కళాశాల యాజమాన్యాలు ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల తల్లి తండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్నారని, ఎంసెట్, నీట్, జెఈఈలకు అనుమతి లేకున్నా ఐఐటీ, జేఈఈ మెయిన్స్ ,నీట్ అనే పేర్లతో మోసం చేస్తున్నారని అన్నారు. అక్షరాలతో లక్షల వ్యాపారం చేస్తున్న సన్ రైస్ జూనియర్ కళాశాలలో అరకొర వసతులతో విద్యను బోధిస్తున్నారని అన్నారు. ఇంటర్ బోర్డు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సన్ రైస్ కళాశాలలను గుర్తించి జూనియర్ కళాశాలల గుర్తింపులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. ఒకే బ్రాంచ్ అనుమతి తీసుకొని రెండు బ్రాంచ్లు నడుపుతున్నారని అన్నారు. తక్షణమే ఇంటర్మీడియట్ అధికారులు జూనియర్ కళాశాల సీజ్ చేయాలని చేయాలని వారు డిమాండ్ చేశారు .లేని పక్షంలో పీడీఎస్యూ - పివైఎల్ ఆధ్వర్యంలో సన్రైజ్ జూనియర్ కళాశాల సీజ్ చేసేంతవరకు పోరాటాలు చేస్తామని వారు జిల్లా ఇంటర్మీడియట్ అధికారులకు హెచ్చరించారు.

# విద్యార్థులకు అండగా నిలిచిన ఆర్కే వ్యాలీ డైరెక్టర్ విజయ్ ప్రకాష్

### ప్రమాదంలో గాయపడిన విద్యార్థుల అడ్మిషన్ ప్రక్రియ పూర్తి



**వేంపల్లె,జూన్22.అక్షర టైమ్స్:-** సోమవారం ఒంగోలు క్యాంపస్ యూజీ-2026 అడ్మిషన్స్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు వెళ్తున్న ఇద్దరు విద్యార్థులు ప్రయాణిస్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో సత్యవీడుకు చెందిన తుపాకుల మనీ అనే విద్యార్థినికి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే తల్లిదండ్రులు వైద్యం చేయించి ఆటోలో ఆర్కే వ్యాలీ క్యాంపస్‌కు తీసుకువచ్చారు. అలాగే నాయుడుపేటకు చెందిన తేజస్విని అనే విద్యార్థిని తీవ్రంగా గాయపడటంతో తిరుపతి రిమ్స్‌కు తరలించారు. ఆమె తల్లిదండ్రులు అడ్మిషన్ ప్రక్రియ కోసం ఆర్కే వ్యాలీ క్యాంపస్‌ను సందర్శించారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్కే వ్యాలీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయ్ ప్రకాష్ వెంటనే స్పందించారు. ప్రమాదానికి గురైన విద్యార్థుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ఆటోలోనే వారి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేయించి అలాట్‌మెంట్ ఆర్డర్లను అందజేశారు. అలాగే ప్రమాదంపై విచారం వ్యక్తం చేస్తూ, పేద విద్యార్థులకు ఒంగోలు క్యాంపస్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. డైరెక్టర్ మరియు కళాశాల అధికారులు చూపించిన మానవత్వం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లలు బాగా చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, కళాశాలకు మంచి పేరు తీసుకువస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్కే వ్యాలీ, ఒంగోలు క్యాంపస్‌ల పరిపాలన అధికారులు డా. రవికుమార్, చంద్రశేఖర్, డీన్ ఆఫ్ అకాడమిక్స్ రమేష్ కైలాస్, రూపస్ కుమార్, అసోసియేట్ డీన్స్ డాక్టర్ తిలక్, రాఘవరెడ్డి, అధ్యాపకులు కోనప్ప, శరవణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల విషయంలో రైతులు అపోహాలు నమ్మొద్దు

### ఎరువుల సరఫరా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు : మేనేజర్ ప్రకాష్ రెడ్డి



**ఆదోని,జూన్22.అక్షర టైమ్స్:-** రైతులకు అవసరమైన ఎరువులను ప్రభుత్వ నిర్ణయించిన ధరకే అందిస్తున్నామని కేడీసీఎంఎస్ మేనేజర్ ప్రకాశ్ రెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. యూరియాను రూ.266కే విక్రయిస్తూ రైతులకు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు . ప్రస్తుతం కొన్ని వ్యవసాయ మందులు స్టాక్‌లో లేకపోయినా, కొత్త నిల్వలు వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేస్తామని వెల్లడించారు. ఎరువుల పంపిణీలో అవినీతికి తావులేకుండా డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) విధానాన్ని అమలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ ద్వారా గోడౌన్‌లో ఉన్న ఎరువుల నిల్వలు, రైతులకు జరిగిన విక్రయాలు, మిగిలిన స్టాక్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు అవుతుండటంతో పూర్తి పారదర్శకత నెలకొంటోందని వివరించారు. రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని, గోడౌన్‌లో నిల్వలు ఉన్నంత వరకు ప్రతి అర్హ రైతుకు ఎరువులు అందజేస్తామని భరోసా ఇచ్చారు. వ్యవసాయ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన ఎరువుల నిల్వలను అందుబాటులో ఉంచేందుకు చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. రైతుల అవసరాలకు అనుగుణంగా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

# కడప జిల్లా షటిల్ బ్యాడ్మింటన్ జట్ల ఎంపికలు 24న



**వేంపల్లె,జూన్22.అక్షర టైమ్స్:-** కడప జిల్లా కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో షటిల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపికలు ఈనెల 24వ తేదీ బుధవారం పులివెందుల స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా కార్యదర్శి తేజ, సంఘ సభ్యులు అనిల్ తెలిపారు. అండర్-14, అండర్-19, సీనియర్ విభాగాల్లో బాలురు, బాలికలు, పురుషులు, మహిళలకు ఎంపికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎంపికలు ఉదయం 8 గంటల నుంచి ప్రారంభమవుతాయని తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 23వ తేదీ ఉదయం 7 గంటల నుంచి 24వ తేదీ ఉదయం 7 గంటలలోపు రూ.100 రుసుము చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు వయస్సు ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు, సొంత రాకెట్ తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 27, 28 తేదీలలో పులివెందుల వైయస్సార్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ స్టేడియంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ ఫర్ స్పోర్ట్స్ అండ్ ఎడ్యుకేషన్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి తెలిపారు. మరిన్ని వివరాలకు 9398014919, 9440470064, 7981774234 నంబర్లను సంప్రదించాలని కోరారు.


# అనాథ విద్యార్థులకు పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్ల పంపిణీ

### యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సామాజిక బాధ్యతకు నిదర్శనం



**ఆళ్లగడ్డ,జూన్22.అక్షర టైమ్స్:-** ఆళ్లగడ్డ పట్టణంలోని బాలసదనం అనాథ ఆశ్రమంలో నివసిస్తున్న 30 మంది విద్యార్థులకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆళ్లగడ్డ శాఖ ఆధ్వర్యంలో పుస్తకాలు, బిస్కెట్లు, చాక్లెట్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడేలా మొత్తం 60 పుస్తకాలను పంపిణీ చేయడంతో పాటు, చిన్నారుల ఆనందాన్ని దృష్టిలో ఉంచుకుని బిస్కెట్లు, చాక్లెట్లను అందజేశారు. సమాజంలోని వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యా ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (LDM) అయ్యప్ప రెడ్డి, ఆళ్లగడ్డ శాఖ మేనేజర్ రాజశేఖర్ రెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్య అనేది ప్రతి చిన్నారి హక్కు అని, ఆర్థికంగా వెనుకబడిన పిల్లలకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి భవిష్యత్తు అభివృద్ధికి తోడ్పడటం బ్యాంకు సామాజిక బాధ్యతలో భాగమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని, జీవితంలో మంచి స్థాయికి ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానం పెరుగుతుందని, విద్యార్థులు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను కూడా చదవాలని సూచించారు. బాలసదనం నిర్వాహకులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు సమాజం తమకు అండగా ఉందనే భావనను కలిగిస్తాయని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ జీవోను యూనియన్ నాయకులకు అందజేసిన జిల్లా కలెక్టర్



**నంద్యాల,జూన్22.అక్షర టైమ్స్:-** ఏపీయుడబ్లుజె సాధించిన కృషి ఫలితంగా జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ ఉత్తర్వుల కాపీని సోమవారం యూనియన్ నాయకులకు జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయుడబ్లుజె రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఖండే శ్యామ్ సుందర్ లాల్, జిల్లా అధ్యక్షులు మధుబాబు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉస్మాన్ భాషాలు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజు రాయితీ కల్పించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియాకు ఏపీయుడబ్లుజె ఆధ్వర్యంలో గత సోమవారం నాడు పిజేఆర్ఎస్ లో వినతిపత్రం అందజేశామని, తిరిగి నేడు సోమవారం అదే పిజేఆర్ఎస్ లో 50% ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం పట్ల జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు తప్పక అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు 50% ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ సోమవారం సంబంధిత ఉత్తర్వులను విడుదల చేయడం పట్ల జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు.

# మీనాక్షి నాయుడు ఆదేశాలతో ఓటర్ ధృవీకరణ పై ప్రత్యేక దృష్టి

### ఓటర్ జాబితా పరిశీలనలో టిడిపి యువ నాయకుడు: సిద్ధార్థ నాయుడు





**ఆదోని,జూన్22.అక్షర టైమ్స్:-** ఆదోని నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు సోమవారం 41 వ వార్డు, పెద్ద శక్తి గుడి, శుక్రవార పేట ప్రాంతంలో నిర్వహిస్తున్న ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియను యువ నాయకుడు సిద్ధార్థ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఓటర్ల వివరాల నమోద, మార్పులు, చేర్పులు, తొలగింపుల ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించిన నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఓటర్లందరి వివరాలు సరైన విధంగా నమోదు కావడంతో పాటు అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రజలకు ఓటర్ వెరిఫికేషన్ ప్రాముఖ్యతను వివరించి, ఎటువంటి పొరపాట్లు లేకుండా వివరాలను ధృకరించుకోవాలని తెలిపారు . పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు మార్కెట్ యార్డ్ చైర్మన్ శారద బాయ్, శంకర్ స్వామి, ఎక్స్ కౌన్సిలర్ అంజి, గిడ్డయ్య, శివ, శ్రీరాములు, యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రోజా కుంట లోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన గోళ్ళ రాజేష్

### దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన యాగంలో పాల్గొన్న గోళ్ళ రాజేష్



**నంద్యాల,జూన్22.అక్షర టైమ్స్:-** పట్టణంలోని స్థానిక రోజాకుంటలో ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం నందు కళ్యాణమండపం అధ్యక్షులు మేడం సుబ్బగురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన సుదర్శన యాగం సందర్భంగా భారత దేశ ప్రజలందరూ సుభిక్షంగా సుఖసంతోషాలతో ఉండాలని ఉద్దేశంతో నిర్వహించిన సుదర్శనయాగం నందు నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త గోళ్ళ రాజేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవస్థాన అధ్యక్షుడు కమిటీ సభ్యులకు గోళ్ళ రాజేష్ ఇచ్చిన మాట ప్రకారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణమండపం అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా అధ్యక్షులు మేడం సుబ్బ గురుమూర్తి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారు గోళ్ళ రాజేష్ ప్రసన్న వెంకటేశ్వర స్వామి,ఆలయంతో పాటు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధికి అన్ని విధాల తోడ్పాటు అందిచేందుకు గోళ్ళ రాజేష్ తనవంతు భాద్యతగా రోజా కుంటలో వెలసిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం తో పాటు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కళ్యాణ మండపం అభివృద్ధిలో తన సయంగా ఎల్లప్పుడు తోడ్పాటును అందిస్తానని ఈ సందర్భంగా గోళ్ళ రాజేష్ కమిటీ పెద్దలకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేడం శుబ్బ గురుమూర్తి, ఉపాధ్యక్షులు గొల్ల వెంకటలక్ష్మి, సెక్రటరీలు జీలా శైలజ, ఇటికాల చంద్రమౌళీశ్వర గుప్తా, అమరేష్,వెంకట సాయి కృష్ణ,వెన్నుపూస సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన గుడిసె ఆది కృష్ణమ్మ



**ఆదోని,జూన్22.అక్షర టైమ్స్:-** ఈనెల 24వ తేదీన కర్నూలు జిల్లా జొన్నగిరిలో జియో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు పర్యటనకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభ ఏర్పాట్లను కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె ఆది కృష్ణమ్మ పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సభా ప్రాంగణం, హెలిప్యాడ్ (హెలికాప్టర్ ల్యాండింగ్ స్థలం), వాహన పార్కింగ్ ప్రాంతాలు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లపై ఆమె సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన జొన్నగిరి ప్రాంత అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేస్తుందని, జియో గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టు ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని గుడిసె ఆది కృష్ణమ్మ పేర్కొన్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలి: జాప్(జీూూూ)డిమాండ్

### ఆదోని జాప్ సభ్యులచే సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం




**ఆదోని,జూన్22.అక్షర టైమ్స్:-** ఆదోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని కోరుతూ జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జీూూూ) ఆదోని యూనిట్ సభ్యులు సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. కర్నూలు జిల్లా అధ్యక్షుడు సునీల్ ఆదేశాల మేరకు ఈ వినతిపత్రాన్ని సమర్పించినట్లు సభ్యులు తెలిపారు. ప్రజలకు, ప్రజాప్రతినిధులకు మధ్య వారధిగా నిలుస్తూ సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అర్హులైన జర్నలిస్టులకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని కోరారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నప్పటికీ, జర్నలిస్టుల కోసం ఇప్పటివరకు ఇంటి స్థలాల కేటాయింపుపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ నిరంతరం సేవలందిస్తున్న జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి తక్షణమే ఇంటి స్థలాల కేటాయింపుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జాప్(జీూూూ) ఆదోని అధ్యక్షుడు కన్నా రాజశేఖర్, ఉపాధ్యక్షుడు . కార్యదర్శి మహేష్ బెస్తగోవిందరాజులు, ఆర్గనైజర్ శంకర్‌తో పాటు ఇతర జాప్ సభ్యులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా పుల్లంపేట మండలం ఉడుమువారి పల్లి వద్ద అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం





**పుల్లంపేట,జూన్22.అక్షర టైమ్స్:-** తిరుపతి నుంచి కడపకు వస్తున్న కడప తిరుపతి సూపర్ లగ్జరీ బస్సును ఢీ కొట్టిన లారీ. ప్రమాదంలో రాజంపేటకు చెందిన 9 నెలల పునీత్ సాయి అక్కడికక్కడే మృతి. తీవ్రంగా గాయపడిన శ్రీకాళహస్తి కి చెందిన యశ్విత 16 కడప రిమ్స్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి. బస్సులో ప్రయాణిస్తున్న 16 మందికి కాళ్లు చేతులు తెగిపడి నెత్తురోడిన రోడ్డు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని క్షతగాత్రులను 108 ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు.

# మోడీ,యోగి ప్రభుత్వాల పహారా రామ మందిరంలో గజదొంగలు ఎవరు.?

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్



**కడప,జూన్22.అక్షర టైమ్స్:-** ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్యలో శ్రీరామచంద్రమూర్తి కి భక్తులు పరమ పవిత్రంగా సమర్పించిన సుమారు 200 కోట్ల రూపాయల నగదు, వజ్రవైఢూర్యాలు, విలువైన కానుకలను కాజేసిన దొంగలు ఎవరో కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా ,ఉత్తరప్రదేశ్ లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం వెంటనే బహిర్గతం చేసి దేశ ప్రజలకు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ డిమాండ్ చేశారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అయోధ్యలో రామ మందిరం హుండీ ఆదాయ, వ్యయం లెక్కలలో వందల కోట్ల రూపాయల తేడా వచ్చినట్లు తీవ్ర దుమారం రేగిందన్నారు. ఈ భారీ దోపిడీ, దొంగతనం, మోసంపై యావత్ దేశంతో పాటుగా, రాములోరిభక్తులు తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. ప్రధానంగా భారతీయ జనతా పార్టీ జపించే హిందువులు కూడా తీవ్రంగా కలత చెందారన్నారు. సామాన్య భక్తుడు నుండి ధనవంతుల వరకు కోట్లాది రూపాయలు దేవుడికి కానుకగా సమర్పించారన్నారు. అంతేకాకుండా శ్రీరామచంద్రుడి మెడలో హారం ఇతర ఆభరణాలు కూడా మాయమైనట్లు ప్రచారం జరుగుతోందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలోని ప్రభుత్వం, ఉత్తర ప్రదేశ్ లో యోగి ప్రభుత్వాల పరిపాలనలో రామ మందిరంలో దొంగలు ఏ విధంగా పడ్డారన్న నిజాలను బయటపెట్టాలని భక్తులు కోరుతున్నారన్నారు. 1990వ సంవత్సరం నుండి ఇప్పటివరకు భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చేందుకు బాబ్రీ మసీదును విధ్వంసం చేసి, అక్కడ రామ మందిరాన్ని నిర్మించారన్నారు. అయితే ఆలయ పరిపాలన, నిర్వహణలో ట్రస్టు చైర్మన్ సంపత్ రాయ్, ఇతర ఉద్యోగుల ప్రమేయం పై విమర్శలు వస్తున్నాయన్నారు. కానీ వందల కోట్ల రూపాయల మేర ధనాన్ని లూటీ చేసిన బడా దొంగతనంలో పాలకులు ఉన్నారా, వారి ప్రమేయం ఉందా లేదా మతోన్మాదాన్ని తలకెత్తుకుని హిందువుల ప్రతినిధులుగా చలామణిఅవుతున్న ఆయా సంస్థల ప్రతినిధుల పాత్ర కీలకంగా ఉందా అనే కీలక వాస్తవాలు బిజెపి ప్రభుత్వాల ద్వారా వెలుగు చూడలేవన్నారు. కేంద్రంలోని ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్, తదితర కేంద్ర నేర పరిశోధన సంస్థలు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సుప్రీంకోర్టు ద్వారా న్యాయ విచారణ చేస్తే అసలు బండారం బయటపడుతుందని డిమాండ్ చేశారు. రామ మందిరంలో దొంగలు పడినట్లు, భక్తులు సమర్పించిన నగదు, అత్యంత ఖరీదైన కానుకలు దొంగతనం పై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడంపై దేశ ప్రజలు ప్రశ్నలు సంధిస్తున్నారన్నారు. ఉత్తరప్రదేశ్ లోని బిజెపి ప్రభుత్వం నియమించిన సిట్ పై భక్తులు, ప్రజలకు నమ్మకం లేదన్నారు. ఆలయ ట్రస్ట్ చైర్మన్ 50 కోట్ల భూమి కొనుగోలు లావాదేవీలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. కానీ అక్కడ పనిచేసే ఉద్యోగులు, ఆలయ నిర్వాహకుల వెనుక ఈ భారీ దోపిడీలో ఎవరి ప్రమేయం ఉందన్న వాస్తవాన్ని ప్రజలకు వెంటనే తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. హిందూ మతం, హిందువులపై గుత్తాధిపత్యం చలాయించే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ , హిందూ ప్రచార సభ, ఇతర హిందూ సంస్థలు రామ మందిరంలో జరిగిన దోపిడీ, గజ దొంగతనం పై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఈ భారీ దొంగతనం, కుట్ర, దోపిడీని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తూ పలు సందేహాలు లేవనెత్తుతున్నా రన్నారు. ఆలస్యంగా వెలుగు చూసిన రామ మందిరంలో గజదొంగతనం లో బడా బాబుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. ఈ గజ దొంగతనంతో భక్తుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. రామ మందిరానికి పరమ పవిత్రంగా భక్తజనం సమర్పించిన కానుకులకు కూడా కూడా బిజెపి డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల పరిపాలనలో భద్రత కరువైందన్నారు. ఈ భారీ గజదొంగతనం ఇంటి దొంగల పనే అయినప్పుడు ఇంటి దొంగలకు కొమ్ముకాస్తున్న ప్రభుత్వ పెద్దలు ఎవరు అనే సత్యాన్ని ప్రజలకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్, వీహెచ్పీ, కేవలం రాజకీయాలు చేస్తూ, హిందువులను మభ్యపెడుతూ వారి ఓట్ల ద్వారా అధికారం సాధించి మోసం చేస్తున్నారు. వారికి నిజమైన హిందూమత సంప్రదాయబద్ధమైన గుణం, ఆచరణ లేదన్నారు. హిందువులను ఓటు బ్యాంకుగా ఆర్ఎస్ఎస్ బిజెపి కలిపి వాడుకుంటున్నార న్నారు. అంతేగాని భక్తులు ఎంతో భక్తితో దేవుడికి సమర్పించే కానుకలను కైంకర్యం చేసే దొంగలను ప్రోత్సహిస్తున్నా ఉన్నారు. ఇది ఎంతవరకు సమంజసం మని భక్తకోటి ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. హిందువులు ,హిందూ మతంపై భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ కు ఉన్న నిబద్ధత ఏమిటో రామమందిరం భారీ గజ దొంగతనం ద్వారా ప్రపంచానికి తెలిసిందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ ప్రతినిధులు ఎస్. హమీద్ , కమల్ భాష తదితరులు పాల్గొన్నారు.

# చేనేత సమస్యల పరిష్కారానికై చేనేతల ధర్నా





**మదనపల్లె,జూన్22.అక్షర టైమ్స్:-** ఆంధ్రప్రదేశ్ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టరు కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బిసి సంక్షేమ సంఘం చేనేత రాష్ట్ర అధ్యక్షులు ఓర్సు వీర భాస్కర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గం కార్మికులకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ప్రకారం చేనేతలకు ఎన్టీఆర్ భరోసా సంవత్సరానికి 25 వేల రూపాయలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేనేతకు బడ్జెట్ పెంచాలని, చేనేతకు ప్రత్యేకమైన శాఖ మరియు మంత్రి ఏర్పాటు చేయాలని, చేనేతకు ఉపాధి కల్పించే నూతన పనిముట్లు ఇవ్వాలని, బోర్డు ఏర్పాటు చేయాలని, గతంలో ఉమ్మడి ముఖ్యమంత్రి కె కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వంలో చేనేతలకు సిల్క్ సబ్సిడీ రూ. 2000 ఇచ్చారని, అదేవిధంగా సిల్క్ రాయితీ పాసుపుస్తకాలు పెండింగ్లో ఉన్న బిల్లులను అమలు చేయాలి, సబ్సిడీ ఇచ్చి ధరల పెరుగుదల వల్ల ఇబ్బంది పడుతున్న చేనేతలను ఆదుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని చేనేత కార్మికులు నేతన్నలు పట్లా ఎటువంటి నియమ నిబంధనలు లేకుండా చేనేత కార్మికులకు 25000/- రూపాయలు సంక్షేమ పథకాలు అమలు చేయాలని న్యాయమైన డిమాండ్ల తో రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముందు ధర్నాలు మరియు మెమొరాండాలు సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగా అన్నమయ్య జిల్లా లో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. చేనేత కార్మికులకు ఎన్టీఆర్ భరోసా పథకంతో పాటు, సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించి ఆదుకోవాలని, రైతులకు మరియు మామిడిపంట రైతులకు ప్రభుత్వం ఆదుకునే విధంగా చేనేతలను సంక్షేపథకాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు, గాలివీడు మండలం కన్వీనర్ శిబ్యాల వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ బాబ్ జాన్, సలీం . శివ. సుధాకర్ , రమేష్, గుంపు వెంకటేష్, చిన్న కోట్ల రామకృష్ణ , అనంత ఈశ్వరయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ కృష్ణ అభిమానికి ఆర్థిక సహాయం



**గుంటూరు,జూన్22.అక్షర టైమ్స్:-** ప్రముఖ నటుడు కృష్ణ సీనియర్ అభిమాని గుమ్మడి రవికృష్ణ ఆధ్వర్యంలో గుంటూరుకు చెందిన వీరనారాయణ కి మే నెల సహాయము కింద 10116 రూపాయలు కృష్ణ సీనియర్ అభిమానులు గుంటూరుకు చెందిన చిష్టీ, సురభి యేసు, రాజేంద్ర, శ్రీను, టి వెంకటరమణ, ప్రొద్దుటూరు మహమ్మద్ రఫీ ఎడిటర్, మరియు కడప కు చెందిన పుచ్చగింజల హరికృష్ణ సమక్షంలో గుంటూరు నారాయణ కి నగదు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ నెల కృష్ణ అభిమానుల ద్వారా పోగుచేసిన డబ్బులను అభిమానులకు అందజేయడం జరుగుతుంది అని ఇందులో భాగంగా మే నెలకు సంబంధించి నారాయణ కు అందజేయడం జరిగింది అని తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ తన తోటి సూపర్ స్టార్ కృష్ణ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేశారు.